# సిగరెట్టు కథ

రెండు వేళ్ళమధ్య నైస్‌గానిలుచ్చున్న 'బర్క్‌లీ' సిగరెట్ ఎఱ్ఱబడ్డమూతినుండి చిక్కటి పొగను వదల్తుంది. పరిసరసమీరమంతా సిగరెట్ వాసనతో నిండిపోయింది. తలలో డీసిలింజన్ లాగే రైలుచక్రాల్లా ఆలోచనల శకటం గాలితో పందెం వేస్తుంది.

ఏడాది క్రితం జరిగిన సంఘటన గుర్తొచ్చింది వాసుకి.

బయట హెర్క్యులీస్ సైకిల్ స్టాండు వేసి, అంబాసిడర్ బూటు టకటకలాడిస్తూ ప్రవేశించాడు లోనికి వాసు.

'ఒరే వానూ! నీకోసం రెడీగా నీళ్ళకుండీ గట్టుమీద సబ్బు, చెంబుతో నీళ్ళూ సిద్ధంగా వున్నాయ్..' అంది అమ్మ అర్థోక్తిగా.

ఒకపట్టాన అర్థంకాక, అర్థం కాని ముఖం మీద ప్రశ్నమార్కు గుర్తుతో చూడవలసి వచ్చిందప్పుడు.

'అదికాదురా! సబ్బుతో ముఖం తోముకుంటే...' అంటుందమ్మ.

బయటికి పోయేటప్పుడు సబ్బుతో మొహం తోముకోవటం సహజం. కాలేజీనుండి యింటికొచ్చేక మొహం తోముకోమంటుం దేమిటివాళ అమ్మ అనుకున్నాడు వాసు.

'అలవాటు లేనట్లేమిటిరా నీ మొహం? సిగరెట్లు కాల్చి, వాసనెక్కడ వస్తుందోనని కాలేజీ నుండి రాగానే సబ్బుతో మొహం తోముకున్నంత మాత్రాన, నీ తల్లిని నాకు తెలీకుండా దాగుతుం దనుకున్నావురా వ్రైదె నా?...'

ఇంత సడెన్ ఎట్లాగా అనుకొన్నాడు వాసు.

'ఇలారా! మొహం వాసన చూడనియ్యి' అని అమ్మ అన్నప్పుడు, తేలుకుట్టినదొంగలా అయిపోయాడు.

'ఇంకెప్పుడూ కాల్చనమ్మా! ఒట్టు!' అన్నాడా క్షణం.

\+ + ×

అంతా లీలగా గుర్తుందింకా.

వెంటనే రమ గుర్తుకొచ్చింది. ఈ ఆడవాళ్ళే సీక్రెట్ ఏజెంట్సులా ప్రతిదీ యెంతో జాగ్రత్తగా పరీక్షిస్తూ సడెన్‌గా పట్టేస్తారు లాటివాటిని అనుకున్నాడు వాసు.

ఆవేళ రమకెక్కడ తెలిసిపోతుందోనన్న భయంతో సిగరెట్ అయిపోయిన వెంటనే అరటిపండు తిన్నాడు. ఇంకా అనుమానం కలుగుతుం దేమోనన్న అనుమానం కలగటం కారణంగా మిఠాయికిళ్ళీ వేసుకోవలసి వచ్చిందిమరి.

ఇంటికెళ్ళి 'హలో రమా! రఘు ఏడీ?' అన్నాడు.

'లోపల చదువుకుంటున్నాడు' అంది.

కాసేపయింది.

రమకి తను సిగరెట్ కాల్చినట్లు తెలీలేదని దృఢమయిపోయాక, భోజనాల దగ్గరిలా చెప్పటం ప్రారంభించాడు.

'రమా! రమేష్ తెలుసుగదూ, మా బెంచిలో కేషియర్ — అతను దొంగచాటుగ సిగరెట్లు కాలుస్తూండేవాడు. ఒకసారి తను సిగ

రెట్ కాలుస్తూంటే వాళ్ళనాన్నగారు ఆ గది లోకి వస్తున్నారని, ఆ సిగరెట్ గభాలున టేబిల్ మీద పుస్తకాల మధ్య పెట్టేశాడట. వాళ్ళనాన్నగారు బయటికి తీసికెళ్ళి రఘుతో ఏదో తెమ్మని పంపేరట. తిరిగి వచ్చి చూసే సరికి టేబిల్ మీద బి, ఏ. ఫైనలియర్‌లో చెప్పిన నోట్సు కాగితాలు, జాగ్రత్తగా టైప్ చేసుకొన్న ఎస్సేలు కాలిపోయి వున్నాయట. ఇంట్లో తెలియక తప్పలేదట. అలా సిగరెట్లు రహస్యంగా కాల్చినాసరే! దురలవాటు అలా దాచినా దాగవు. ఏమంటావ్ ?'

భోజనా లయిపోయాయి. నా జేబులో రూపాయినోటు తీసి రమ రఘు చేతికి యిస్తూ 'బాబూ! మీ అన్నయ్య త్రాగే సిగరెట్లు బ్రాండుఏమిటో తెలుసుకొని వెళ్ళి, ఒక పాకెట్టు, ఒక అగ్గిపెట్టె, ఒక మిఠాయికిళ్ళీ తీసుకురా!' అంది.

మళ్ళీ పరాజయము. అమ్మగుర్తొచ్చింది వాసుకి.

\+ + +

ఈ సిగరెట్ చాల విచిత్రమయిన పరిస్థితుల్లో అలవాటైంది.

ఆవేళ కాలేజీ స్టూడెట్సంతా పిక్నిక్‌కు వెళ్ళారు.

'వాసూ! కంపెనీస్ సేక్—ప్లీజ్ లైట్ ఎ సిగరెట్' అన్నాడు కుమార్.

'డుసో ఫ్రెండ్! లాస్ట్ పఫ్ ఆఫ్ ఎ సిగరెట్ యీజ్ ది ఫస్ట్ కిస్ ఆఫ్ ది బెస్ట్ లేడీ!' అన్నాడు శాస్త్రి.

'సిగరెట్ జలావో! కాంటాగిరావో!' అన్నాడు రమణమూర్తి.

ఎప్పుడూ కాల్చని శేషుకూడా సిగరెట్ కాల్చేడు ఆవేళ. అదే ఆవేళ మహాత్మ్యం!

'నీ సిగరెట్‌తో నేనివాళొక కథరాస్తాను'

రచన :
÷ శ్రీ సుంకర భాస్కర రావు ÷

అంటున్నాడు సత్యనారాయణ, స్మోకుని రింగ్సుగా వదులుతూ.

అదే శుభసమయంలో తనూ ఒకసిగరెట్ ముట్టించాడు.

చివరవరకూ కాలిన సిగరెట్ ఆ రెండు వేళ్ళని చురుక్కు మనిపించి, లుడుంగున దిగువకు జారిపడిపోయింది. ఆలోచనలు మాత్రం ఆగ లేదు.

'మగవాళ్లు సిగరెట్ కాలుస్తూంటే చాలా మంది ఆడవాళ్ళు వాళ్లని లైక్ చేస్తారు!' అన్నాడు సూర్యనారాయణ.

'పైకి 'సిగరెట్ కాలుస్తారా మీరూను?' అని అన్నా, మనస్సులోమాత్రం 'ఎంత నైస్‌గా కాలుస్తున్నాడు సిగరెట్లు,' అనుకుంటారట చాలామంది అమ్మాయిలు అన్నాడు ఆనంద్.

మొదటిరోజునే అరపెట్టె ఏక్ దమ్‌గా కాల్చేయటమే ఆవేళ విశేషం—

మరో సిగరెట్ ఆటోమేటిక్కుగా పెదాల మధ్య యిమిడిపోయింది.

రఘు ఎం. ఏ. చదువుతున్నాడు యూనివర్సిటీలో.

రమ పుట్టింటి కెళ్ళింది పాపాయి నెత్తుకు రావటానికి.

ఒంటరిగా కూర్చుని ఏం ఆలోచించాలో పాలుపోకుండా వుండగా శూన్యంలోకిచూస్తూ వుండిపోయాడు వాసు.

రాత్రి పదవుతుంది.

వీధితలుపు గడియ వేసివుంది, కిటికీ దగ్గరే

కూర్చున్నాడు వాసు. వీధిగుమ్మం అవతల అరుగు వెన్నెల్లో ఆడుకుంటోంది.

ఇంతలో వీధ గుమ్మంలో రిక్షాఆగింది, రఘు దిగాడు. రిక్షావాడి కేదో యిచ్చి పంపేశాడు. సూట్ కేసుతో ముందుకువ స్తున్నాడు.

వాసు వింతగా అలా కిటికీలోంచి గేటు వైపు చూడసాగాడు.

రఘు నోట్లో చీకట్లో ఎఱ్ఱగా కనిపించేది సిగరెట్ చివర.

వాసు చాలా బాధపడ్డాడు.

అదేమిటో అనుభవం వుంది గాబట్టి.

తలుపుతీశాడు వాసు. నేలమీద రఘు బూటుక్రింది నలిగిపోతుంది సిజర్ సిగరెట్ పీక.

'ఎన్నాళ్ళనుంచి ?' అన్నాడు వాసు.

అయోమయంగా చూశాడు వాసు.

'అదే! ఎన్నాళ్ళనుంచి యిలా సిగరెట్లు త్రాగుతున్నావ్ ?'

సిగ్గుపడిపోయాడు రఘు

'ఇవాళే మొదటిసారి అన్నయ్యా! అలా కాల్చాలనిపించింది. అంతేగాని నాకుఅలవాటు లేదన్నయ్యా' అన్నాడు రఘు.

ఇద్దరు లేక ముగ్గురు పిల్లలు చాలు



[illegible] సలహా పాటించండి

DA-66/[illegible]